ప్రజాశక్తి
గురువారం 13 జూన్ 2024
8 పేజీలు
విశాఖపట్నం అనకాపల్లి

సీనియర్లకు దక్కని చోటు

- మంత్రివర్గంలో ఉమ్మడి విశాఖ నుంచి అనిత ఒక్కరికే అవకాశం
- అయ్యన్న, గంటా, కొణతాల, పల్లా, వెలగపూడిలకు ఆశాభంగం

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి, గ్రేటర్ విశాఖ బ్యూరో, విశాఖ కలెక్టరేట్

ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో చంద్రబాబు ప్రభుత్వంలో సీనియర్లకు చోటు దక్కలేదు. గతంలో రెండు మంత్రి పదవులున్న ఉమ్మడి జిల్లాలో ఈ సారి ఒకటికే చంద్రబాబు పరిమితం చేశారు. మంత్రివర్గంలో ముందు వరుసలో చోటు దక్కుతుందని పూర్తి విశ్వాసంతో వున్నవారికి స్థానం లేకుండాపోయింది. కూటమి సర్దుబాట్లులో తనకు మంత్రి పదవి వచ్చే అవకాశం చిట్టచివరన వుందనుకొనే పాయకరావుపేట టిడిపి ఎమ్మెల్యే వంగలపూడి అనితకు మంత్రి పదవి లభించింది. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సిహెచ్.అయ్యన్న పాత్రుడుకు మంత్రి పదవి ఇవ్వకపోవడం

మిగతా 2లో..

నెరవేరిన అనిత కల

నాడు ఉపాధ్యాయిని.. నేడు మంత్రి

▶ వార్త 2లో..

వార్త 2లో..

విశాఖలో పాఠశాలను శుభ్రం చేస్తున్న సిబ్బంది

బడికి వేళాయె..!

నేడు పాఠశాలలు పున:ప్రారంభం

అంతులేని విషాదం

వ్యాన్ బోల్తా పడి ముగ్గురు దుర్మరణం. 9 మందికి గాయాలు

▶ వార్త మెయిన్, టాబ్లాయిడ్ 6లో..

మొదటి పేజీ తరువాయి..

సీనియర్లకు దక్కని చోటు

చర్చనీయాంశమైంది. ఉమ్మడి విశాఖ జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో ఏజెన్సీలోని రెండు మినహా మిగిలిన 13 చోట్లా కూటమి అభ్యర్థులు గెలిచారు. కానీ ఒకరికే మంత్రివర్గంలో అవకాశం కల్పించారు. గెలిచిన కూటమి ఎమ్మెల్యేలు 13 మందిలో అయ్యన్నపాత్రుడు సీనియర్ నాయకుడు. టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీని అంటిపెట్టుకొని పనిచేస్తున్న నిబద్ధత కలిగిన నాయకుడుగా గుర్తింపు వుంది.

అధికారంలో లేని కాలంలో కూడా పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపేందుకు అధికారపక్షంపై ఘాటైన విమర్శలు చేయడానికి ఏ మాత్రమూ అయ్యన్న భయపడలేదు. తనపై వివిధ రకాల కేసులు పెట్టినా వెనుకాడలేదు. పార్టీకి అత్యంత విధేయునిగా పనిచేసిన ఆయనకు మంత్రివర్గంలో చోటు ఇవ్వకుండా చంద్రబాబు వెనక్కునెట్టారు. టిడిపి ఏర్పడిన నాటి నుంచి 2024 వరకు జరిగిన పది ఎన్నికల్లో నర్సీపట్నం నుంచి ఏడు సార్లు ఎమ్మెల్యేగానూ, ఒకసారి అనకాపల్లి ఎంపీగానూ అయ్యన్న గెలిచారు. ఎన్‌టిఆర్ మంత్రివర్గంలో సాంకేతిక విద్యాశాఖమంత్రిగా పనిచేశారు. ఆ తరువాత టిడిపి ప్రభుత్వాల్లో రహదారులు, భవనాల శాఖ మంత్రిగా, అటవీ శాఖ మంత్రిగా, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా వున్నారు. టిడిపిలో చంద్రబాబు కంటే సీనియర్ నాయకుడైన అయ్యన్నను పక్కనబెట్టి రెండుసార్లు పాయకరావుపేట నుంచి గెలిచిన వంగలపూడి అనితకు మంత్రివర్గంలో స్థానం కల్పించడంతో ఆయనను అవమానపర్చినట్లయింది.

జనసేన నుంచి విజయం సాధించిన ఎమ్మెల్యేల్లో అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకు గతంలో పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ ప్రకారం మంత్రి పదవి లభిస్తుందని ఆ పార్టీ కార్యకర్తలు ఆశపడ్డారు. కొణతాల రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, ఒకసారి మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. రెండుసార్లు అనకాపల్లి కాంగ్రెస్ ఎంపీగా గెలిచారు. భీమిలి టిడిపి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఐదు సార్లు, బండారు సత్యనారాయణమూర్తి ఐదుసార్లు, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు నాలుగుసార్లు, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు వరుసగా నాలుగుసార్లు విజయం సాధించారు. గంటా, బండారు మంత్రులుగా పనిచేశారు. భారీ మెజార్టీతో గెలిచిన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి, గంటాలో ఒకరికి మంత్రి పదవి వస్తుందని భావించారు. కానీ సీనియర్లను చంద్రబాబు పక్కనబెట్టి తన మంత్రివర్గంలో.. కొత్త వారిలో ఎస్‌సి మహిళ కోటాలో అనితకు ప్రాధాన్యత ఇచ్చినట్లు కనబడింది. మంత్రివర్గ కూర్పును పరిశీలిస్తే చంద్రబాబు కనుసన్నల్లో నడిచే వారికే మంత్రి పదవి కట్టబెట్టినట్లుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

విశాఖ జిల్లాకు నో బెర్త్ !

రాష్ట్ర మంత్రివర్గంలో విశాఖ ఎమ్మెల్యేలెవరికీ చోటు దక్కలేదు. మంగళవారం జరిగిన ఎన్‌డిఎ శాసన సభా పక్ష సమావేశంలో విశాఖకు అత్యధిక ప్రాధాన్యమివ్వడమే కాకుండా ఆర్థిక, ఆధునిక రాజధానిగా తీర్చిదిద్దుతామని చంద్రబాబు అన్న మాటలతో విశాఖ నుంచి మంత్రి పదవులు ఆశించేవారి సంఖ్య పెరిగినా అది ఎంతోసేపు నిలువలేదు. మంత్రివర్గంలోకి ఒక్కరంటే ఒక్కరినీ తీసుకోకపోవడం పట్ల విజేతలైన ఎమ్మెల్యేలను నిరాశ పరిచినట్లయింది. భీమిలి, గాజువాక నియోజకవర్గాల నుంచి గెలిచిన గంటా, పల్లాలకు 90 వేలు పైచిలుకు మెజార్టీలు వచ్చాయి. ఇవి రాష్ట్రంలోనే అధికం. వారికీ ఈసారి నిరాశే ఎదురైంది.

సమస్యలపై బిఎస్‌ఎన్‌ఎల్ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : బిఎస్‌ఎన్‌ఎల్ నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను సత్వరం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం భోజన విరామ సమయంలో బిఎస్‌ఎన్‌ఎల్ ఉద్యోగులు నిరసన తెలిపారు. బిఎస్‌ఎన్‌ఎల్ ఎస్‌ఎన్‌టిటిఎ జాతీయ సమన్వయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక బిఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం వద్ద నిర్వహించిన నిరసనను ఉద్దేశించి యూనియన్ యాక్టింగ్ ప్రధాన కార్యదర్శి జాన్ వర్గీస్ మాట్లాడారు. నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో బిఎస్‌ఎన్‌ఎల్ యాజమాన్యం సవతి తల్లి ప్రేమ కనబరుస్తోందన్నారు.

శ్రీ కనకమహాలక్ష్మి హుండీ ఆదాయం రూ.59 లక్షలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : పాత నగరంలో ప్రసిద్ధి చెందిన బురుజుపేట శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం హుండీ లెక్కింపు బుధవారం జరిగింది. మార్చి 21 నుంచి జూన్ 12వ తేదీ వరకు 83 రోజులకుగాను నగదు రూపంలో రూ.59 లక్షలా 16 వేలా 692 ఆదాయం లభించింది. బంగారం 13 గ్రాములా 500 మిల్లీగ్రాములు రాగా, వెండి ఒక కిలో 3 గ్రాములు వచ్చింది. ఇవి కాకుండా వివిధ దేశాలకు చెందిన కరెన్సీ కూడా వచ్చినట్టు ఆలయ కార్యనిర్వహణ అధికారి పి.శ్రీనివాసులు రెడ్డి మీడియాకు తెలిపారు. హుండీ లెక్కింపు సమయంలో ఆయనతోపాటు ఆలయ సహాయ కార్యనిర్వహణ అధికారి వి.రాంబాబు, కె.తిరుమల్లేశ్వరరావు, శ్రీ ఎర్నిమాంబ ఆలయ కార్యనిర్వహణ అధికారి డివిఎస్.సురేష్ బాబు, ఎవిఎన్.కాలేజీ యుబిఐ బ్రాంచి మేనేజర్ ఎవిఎస్.లక్ష్మణమూర్తి పాల్గొన్నారు.

ఐ లవ్ కైలాసగిరి వ్యూ పాయింట్ ప్రారంభం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : కైలాసగిరిపై 'ఐ లవ్ కైలాసగిరి' పేరుతో ఏర్పాటు చేసిన వ్యూ పాయింట్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున బుధవారం ప్రారంభించారు. విఎంఆర్‌డిఎ అధికారులతో కలిసి వ్యూ పాయింట్‌ను సందర్శించిన ఆయన అక్కడ కాసేపు గడిపారు. అధికారులందరితో కలిసి బృంద చిత్రం దిగారు.

యుపిఎస్‌సి ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఈ నెల 16న రెండు సెషన్లలో జరిగే యుపిఎస్‌సి ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణా ఏర్పాట్లుపై బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎలాంటి లోపాలూ తలెత్తకుండా సమన్వయం వహించాలని, పరీక్షను సజావుగా నిర్వహించాలని సూచించారు.

నెరవేరిన అనిత కల

నాడు ఉపాధ్యాయిని.. నేడు మంత్రి

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి, నక్కపల్లి విలేకరి

పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత కల నెరవేరింది. మంత్రి కావాలన్న ఆమె ఆశను చంద్రబాబు నెరవేర్చారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయరాలుగా ఆమె జీవితం ప్రారంభించి, ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి ప్రవేశించి రాష్ట్ర మంత్రి అయ్యారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా సబ్బవరంలో వంగలపూడి అప్పారావు, స్నేహలత దంపతులకు 1979 మార్చి 24న అనిత జన్మించారు. ఎంఎ, ఎంఇడి వరకు చదువుకున్నారు. తొలుత పాయకరావుపేట మండలం, రాజవరం శివారు గజపతినగరంలో ఆమె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలిగా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించారు. వేములపూడిలో కొంతకాలం పని చేశారు. తరువాత ఓపెన్ స్కూల్ జిల్లా కో -ఆర్డినేటర్‌గా పనిచేస్తూ, ఉద్యోగానికి రాజీనామా చేసి 2013లో టిడిపిలో చేరారు. పాయకరావుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బాధ్యతలు చేపట్టిన తరువాత జరిగిన 2014 ఎన్నికల్లో పాయకరావుపేట ఎస్‌సి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2019 ఎన్నికల్లో కొవ్వూరు నుంచి పోటీచేసి ఓటమి చెందారు. మళ్లీ పాయకరావుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బాధ్యతలు చేపట్టారు. 2021లో తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలుగా, 2022 టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యురాలుగా నియమితుల య్యారు. 2024 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి కంబాల జోగులుపై విజయం సాధించి ఉమ్మడి

విశాఖపట్నం జిల్లా నుంచి ఎస్‌సి కోటాలో మంత్రి అయ్యారు. అనితకు భర్త శివప్రసాద్, పిల్లలు నిఖిల్, రేష్మితశ్రీ వున్నారు.

బడికి వేళాయె..!

నేడు పాఠశాలలు పున:ప్రారంభం
పాఠ్య పుస్తకాల పంపిణీకి ఏర్పాట్లు
అనకాపల్లి జిల్లాకు పూర్తిగా రాని యూనిఫాం, బెల్టులు, బ్యాగులు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి, గ్రేటర్ విశాఖ బ్యూరో

పాఠశాలలు గురువారం నుంచి పున:ప్రారంభం కానున్నాయి. కొత్త ప్రభుత్వంలో పాత సమస్యలతో పాఠశాలలు ప్రారంభమవుతున్నాయి. అనకాపల్లి జిల్లాకు సంబంధించి పాఠశాలలు ప్రారంభం రోజున విద్యార్థులకు సరిపడా పాఠ్య పుస్తకాలు అందజేస్తామని విద్యాశాఖ ఉన్నతాధికారులు గొప్పలు చెప్పినా, వాస్తవానికి అవసరానికి తగినన్ని రాలేదు. బెల్టులు, యూనిఫాం క్లాత్ మీటరు ముక్క కూడా జిల్లాకు చేరలేదు. జిల్లాలోని 24 మండలాల్లో ఒకటి నుంచి పది వరకు ప్రభుత్వ పాఠశాలల్లో 1.06 లక్షల మంది విద్యార్థులున్నారు. వారికి 9.36 లక్షల పాఠ్య పుస్తకాలు రావాల్సివుండగా, 7.90 లక్షల పాఠ్యపుస్తకాలు (84 శాతం) వచ్చాయి. ఒకటి నుంచి ఏడు విద్యార్థులకు 4.42 లక్షల పాఠ్య పుస్తకాలు రావాల్సివుండగా, బుధవారానికి 2.96 లక్షలు వచ్చాయి. ఎనిమిది నుంచి పది విద్యార్థుల పా ం ్య పుస్తకాలు 4.93 లక్షలకుగాను సంపూర్ణంగా పాఠశాలలకు చేరాయి. విద్యార్థుల బూట్లు, నోట్‌బుక్స్ శాత శాతం చేరుకోగా, బ్యాగులు 28 శాతం వచ్చాయి. 24 మండలాల్లో ఏడు మండలాలకు సరిపడా బ్యాగులు పంపించారు. గత ప్రభుత్వం చాలా కాలంగా పాఠశాలలకు నిధులు విడుదల చేయలేదు. నిర్వహణ, అభివృద్ధి నిధులు విడుదల చేయకపోవడంతో విద్యుత్ బిల్లులు ఏడాది నుంచి చెల్లించలేదు. పాఠ్యాంశాల బోధనకు సుద్ద ముక్కలు, విద్యార్థుల పరీక్షలకు ఇచ్చే తెల్ల కాగితాలు కొనడానికి కూడా పాఠశాలల్లో డబ్బుల్లేని పరిస్థితి ఏర్పడింది. నాడు - నేడు కింద మౌలిక వసతులు కల్పించని పాఠశాలల్లో తాగునీటి సమస్య వుంది. తాగునీటి వనరులు మరమ్మతుకు గురైనా బాగుచేసుకోలేకపోతున్నారు. ఈ విద్యా సంవత్సరంలోనైనా కొత్త ప్రభుత్వం పాఠశాల అభివృద్ధి, నిర్వహణ నిధులను విడుదల చేస్తుందన్న ఆశాభావంతో ఉపాధ్యాయులున్నారు.

విశాఖలో ఇలా..

విశాఖ జిల్లాలోని 605 ప్రభుత్వ స్కూళ్లలో చదువుకుంటున్న 77 వేల మందికి సంబంధించిన స్కూల్ స్టూడెంట్ కిట్లు, పాఠ్య పుస్తకాలను అన్ని స్కూళ్లకూ చేరవేసినట్టు విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. అయితే స్టూడెంట్ కిట్లును ఎప్పుడు విద్యార్థులకు పంపిణీ చేయాలన్న ఆదేశాలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాలేదు. స్కూళ్ల వరకూ కిట్‌లన్నీ వెళ్లినప్పటికీ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలు ఎలా ఉంటాయో ఇంకా అధికారులకు అర్థం కాని పరిస్థితి నెలకొంది.

విద్యా వారోత్సవాలను ప్రభుత్వం నిర్వహించనుందా ? కమిటీలను స్కూళ్లలో ఏర్పాటు చేసే అవకాశాలున్నాయా ? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా జిల్లాలోని స్కూళ్లకు 5 లక్షలా 46 వేలా 722 పుస్తకాలను ఇప్పటివరకూ విద్యాశాఖ అధికారులు చేర్చారు.

ర్యాంకులు సాధించిన వారితో యాజమాన్య ప్రతినిధులు

ఎపిఇఎపి సెట్‌లో శ్రీవిశ్వ విజయభేరి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మంగళవారం విడుదలైన ఎపిఇఎపి సెట్ ఫలితాలలో శ్రీవిశ్వ జూనియర్ కాలేజ్ విద్యార్థులు అత్యధిక ర్యాంకులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. 246, 259, 289, 314, 359, 378, 509, 556, 582, 583, 660, 658, 661, 720, 727, 749, 779, 791, 805, 828, 852, 902, 966, 974 ర్యాంకులు సాధించారు. ఈ ఫలితాల్లో ఎం.శ్రావణి 246, ఎన్.హరికృష్ణ 259, ఎస్.గీత చంద్రిక 289, వై.శ్రుతి 314, ఎం.భవ్య సంజనశ్రీ 359, ఎం.యశస్వి 378 ర్యాంకులు సాధించారు. అంతేకాకుండా రాష్ట్ర స్థాయిలో 500లోపు 6 ర్యాంకులు, 1000లోపు 24 ర్యాంకులు సాధించి చరిత్ర సృష్టించారని శ్రీవిశ్వ విద్యాసంస్థల చైర్మన్ ధర్మరాజు, డైరెక్టర్ పి.సూర్య నారాయణ తెలిపారు. విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు.

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM I.P.29/2024

Between:
Sri Ponnada Veeramani ...Petitioner
And
Kasi Bhagya Sri & 5 others ...Respondents

To,
R-1: Kasi Bhagya Sri, D/o. late Gopi, R/at D.No.22-65-10, Gajula Veedhi, Near Saibaba Temple, Kurupam Market, Visakhapatnam-530001
R-2: Lakkoju Annapurna, W/o. Badhra Narayana, R/at D.No.18-79-13, Kotha Salipeta, Maharanipeta, Visakhapatnam.
R-3: Polavarapu Swathi, W/o. Brahmaji, R/at D.No.18-79-13, Kotha Salipeta, Maharanipeta, Visakhapatnam.
R-4: Ponnada Radha, W/o. Sanyasi Raju, R/at D.No.18-79-13, Kotha Salipeta, Maharanipeta, Visakhapatnam.
R-5: Ponnada Vijayalakshmi, W/o. Surya Prakasarao, R/at D.No.18-79-13, Kotha Salipeta, Maharanipeta, Visakhapatnam.
R-6: Gorsa Ganesh, S/o. late Appalachari, R/at D.No.22-51-18, Town Hall Road, Raja Gupta Building, Kurupam Market, Visakhapatnam.

GENERAL NOTICE

The public are hereby informed that the above petitioner filed the above I.P.29/2024 on the file of the Hon'ble II Addl. Senior Civil Judge Court at Visakhapatnam to declare her as an insolvent and the matter stands posted to **28-06-2024** for hearing. So public are hereby informed that any objections can be raised in the above case before the Hon'ble Court on **28-06-2024** either in person or through an Advocate at **10:30 A.M.**

(By Order of the Hon'ble Court)
B.D.V. PRASAD, Advocate
Visakhapatnam, Cell: 98853 27472.

IN THE HONOURABLE COURT OF THE 3rd ADDITIONAL DISTRICT JUDGE, AT SRIKAKULAM I.A. 716/2022 IN O.S NO. 51/2022

Between:- **Vommi @Jannela Roja Ramani** ...Petitioner/Plaintiff
And:**Jannela Narasimha Murthy And Others** ...Respondents/ Defendants

To,
D1:- Jannela Narasimha Murthy, S/o late Venkata Ramana Rao, Hindu aged Ab out 62 years, Dr.No:26/1054, Rameswaram, Proddatur, Cuddapah, AP-516360
D9:- Jannela Nanda Krishore, S/olate Jannela Satyanarayana, Hindu aged about 54 years, R/o D.No. 45-44A-5/8, Flat No. 301,Sri Ganesh M Residency, 50ft Road, Akkayyapalam, Visakhapatnam, Cell No.9431149180, Aadhar No.424754036021.
D16:- Jannela Bhagya Lakshmi, W/o PattaVenuBabu, Hindu, aged about 57 years, R/o Flat no-24,Bhaskar suvasa Apartments, Asilmetta uplands, Visakhapatnam, Aadhar No: 888843202057

NOTICE

Please Take notice that the above matter stands posted on 20/06/2024 for your appearance before the court, therefore you are hereby directed to appear before the Honorable court on **20-06-2024 at 10.30 A.M.** either in person or through an Advocate, failing which the matter will be decided in your absence.

P. V. RAMANA DAYAL
M.A.BL., ADVOCATE
ILLISIPURAM,
SRIKAKULAM. CELL: 9849171366

విధుల్లోకి తీసుకోవాలని వెటర్నరీ ఒప్పంద కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - ఆరిలోవ : తోటి కార్మికులను విధుల్లోకి తీసుకోకుంటే విధులను బహిష్కరిస్తామంటూ వెటర్నరీ విభాగం ఒప్పంద కార్మికులు బుధవారం దీనదయాల్‌పురంలోని జివిఎంసి జోన్ -2 వెటర్నరీ విభాగం వద్ద ధర్నాకు దిగారు. జివిఎంసి కాంట్రాక్టర్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన జరిగిన ధర్నాలో యూనియన్ గౌరవాధ్యక్షులు పి.వెంకటరెడ్డి, సెక్రటరీ ఎంవి.ప్రసాదరావు, వి.నరేంద్రకుమార్ పాల్గొని మద్దతు తెలిపారు. ఎయు సమీపంలోని రహదారుల్లో మంగళవారం పశువులు తిరగడంతో వాటిని జివిఎంసి వెటర్నరీ విభాగం ఒప్పంద కార్మికులు వ్యాన్‌లో ఎక్కించి దీనదయాల్‌పురంలోని పశువులు ఉంచే చోటుకు తరలించారు. ఈ విషయమై పశు యజమాని జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎఎంహెచ్‌ఒ డాక్టర్ కిషోర్ కుమార్‌కు మూర్తి యాదవ్ ఫోన్ చేసి పశువులను అక్రమంగా మీ సిబ్బంది బంధించి తరలించారని, వెంటనే వాటిని యజమానికి అప్పగించాలని, పశువులను తరలించిన ఇద్దరు కార్మికులను విధుల నుంచి తప్పించాలని హుకుం జారీ చేశారు. దీంతో డాక్టర్ కిషోర్‌కుమార్ ఇద్దరు కార్మికులను ఆగిపోవాలని ఆదేశించారు. దీనిపై తోటి కార్మికులు ఆందోళనకు దిగారు. ఆపేసిన కార్మికులను విధుల్లోకి తీసుకోకుంటే తామూ కూడా విధుల్లో చేరబోమని బుధవారం ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా జివిఎంసి కాంట్రాక్టర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పి.వెంకటరెడ్డి మాట్లాడుతూ, అధికారుల ఆదేశాల విధులను నిర్వర్తించిన కార్మికులను బహిష్కరించడం దుర్మార్గ మన్నారు. మహా విశాఖ నగరంలో వీధుల్లో తిరుగుతున్న కుక్కలను, పశువులను పట్టుకొని తీసుకురావడం, పందులను షూట్ చేయడం వంటి రిస్క్ పనులు చేస్తున్న వెటర్నరీ పారిశుధ్య కార్మికులు కేవలం 53 మంది మాత్రమే ఉన్నారన్నారు. విధి నిర్వహణలో చాలా మంది కార్మికులు ప్రమాదాలు, అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. నగర విస్తీర్ణాన్ని దృష్టిలో పెట్టుకొని కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ విభాగం యూనియన్ సభ్యులు సిహెచ్.కుమార్, బి.ప్రశాంత్, కె.రమణ, జి.సూర్య, ఎం.శివ ప్రసాద్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

వెటర్నరీ విభాగం వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

ధర్నా విరమించిన కార్మికులు

కార్మికుల ధర్నాకు మద్దతు తెలిపిన పి.వెంకటరెడ్డి ఫోన్‌లో ఎఎంహెచ్‌ఒ డాక్టర్ కిషోర్‌కుమార్‌తో మాట్లాడారు. ఇద్దరు కార్మికులను విధుల్లోకి తీసుకుంటామని ఆయన చెప్పడంతో కార్మికులు ధర్నా విరమించి విధులకు హాజరయ్యారు.

కృత్రిమ మేధపై నౌకాదళానికి శిక్షణ

ప్రజాశక్తి-మధురవాడ : కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) వల్ల కలిగే ప్రయోజనాలపై భారత నౌకాదళం అధికారులకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యాన బుధవారం ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్ ముఖ్యఅతిథిగా హజరై కృత్రిమ మేధకు పెరుగుతున్న ప్రాధాన్యతను వివరించారు. కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ జి.లక్ష్మీశ్వరి మాట్లాడుతూ, రెండు రోజుల పాటు జరిగే వర్క్‌షాప్‌లో నౌకాదళ అధికారులకు కృత్రిమ మేధ ప్రాథమిక అంశాలు, మిషన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, న్యూరల్ నెట్‌వర్క్స్ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. గీతం ప్రొఫెసర్‌లు కె.తమ్మిరెడ్డి, డాక్టర్ జె.హైమా, డాక్టర్ శ్రీనివాస్ చక్రవర్తి తదితరులు రీసోర్స్ పర్సన్‌లుగా వ్యవహరించారు. గీతం ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు హజరై శిక్షణ పూర్తిచేసుకున్న నౌకాదళం అధికారులకు సర్టిఫికెట్‌లను అందజేశారు. నౌకాదళం అధికారులకు కృత్రిమ మేధ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ ఇవ్వడం పట్ల గీతం అధ్యాపకులను అభినందించారు.

శిక్షణ పొందుతున్న నేవీ ఉద్యోగులతో గీతం ప్రతినిధులు

టిడిపి విజయోత్సవం

ప్రజాశక్తి -తగరపువలస : టిడిపి అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా టిడిపి రెండో వార్డు అధ్యక్షులు బడిగింటి నీలకంఠం ఆధ్వర్యాన బుధవారం స్థానిక వై జంక్షన్‌లోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద విజయోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జగన్నాథ, గణేష్‌రెడ్డి, జోగ సన్యాసిరావు, డొకర అప్పల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

యోగా తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి - ఆరిలోవ : చినగదిలి శ్రీనార్త్ షిరిడి సాయిబాబా ఆలయంలో బుధవారం ఉదయం ఉచిత యోగా శిక్షణ శిబిరాన్ని ఆలయ కమిటీ చీఫ్ సెక్రటరి ఆర్.ఆంజనేయపాత్రో ప్రారంభించారు. సంఘ సేవకుడు, యోగా గురువు బుడ్డిగ సత్యనారాయణ మూర్తి పర్యవేక్షణలో ఈ శిబిరం ఈ నెల 21వ తేదీ వరకు కొనసాగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ వానపల్లి అప్పారావు తెలిపారు. శిబిరం ప్రారంభోత్సవం సందర్భంగా యోగా విశిష్టతను సత్యనారాయణ వివరించారు. యోగా దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 21వ తేదీన ముగింపు ఉత్సవం వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. యోగా గురువులు అనంత లక్ష్మి, ఆలయ కమిటీ సభ్యులు మంగరాజు, రాము పాల్గొన్నారు.

సంతానోత్పత్తిపై అవగాహన

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో సంతానోత్పత్తిపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఒయాసిస్ హెల్తీ లైఫ్ స్టైల్ ఫర్ ఉమెన్ అండ్ మెన్ అంశంపై ఫెర్టిలిటీ సెంటర్ సంస్థ సూచించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.మురళీకృష్ణ, డైరెక్టర్ డాక్టర్ ఎ.చంద్రశేఖర్ మాట్లాడుతూ, సంతానోత్పత్తి ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుందన్నారు. అధునాతన చికిత్స విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి షరీఫ్, వివిధ విభాగాల కో-ఆర్డినేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

ప్రజాశక్తి-ఆనందపురం : ప్రయివేట్ పాఠశాలల్లో 2024 - 25 విద్యా సంవత్సరానికి గానూ జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలని సీనియర్ జర్నలిస్ట్ డబ్బింగ్ విజయ్‌కుమార్ కోరారు. ఆర్థిక ఇబ్బందుల మధ్య జీవనం కొనసాగిస్తున్న జర్నలిస్టులకు ప్రయివేట్ పాఠశాలల్లో పిల్లల చదువులు మోయలేని భారంగా ఉందన్నారు. అన్ని ప్రయివేటు పాఠశాలల్లో ఫీజుల్లో రాయితీ ఇచ్చేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని కోరారు. తెలంగాణలో ఇప్పటికే ఫీజు రాయితీ ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపారు. సత్వరమే డిఇఒలకు సర్క్యులర్ పంపించాలని కోరారు.

ఖరీఫ్ విత్తనాలపై సమీక్ష

ప్రజాశక్తి -పద్మనాభం : భీమిలి వ్యవసాయ శాఖ ఎడిఎ బి.విజయప్రసాద్ ఆధ్వర్యాన మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో బుధవారం ఖరీఫ్ విత్తనాలపై విఎఎలతో సమీక్ష నిర్వహించారు. మండలంలోని 16 ఆర్‌బికెల పరిధిలో ఖరీఫ్ పంటకు అవసరమైన నాలుగు రకాల వరి విత్తనాలపై సమీక్ష జరిపారు. శ్రీకాకుళం సన్నాలు ఐదు క్వింటాళ్లు, సాంబమసూరి 95 క్వింటాళ్లు, సోనా మసూరి 44.70 క్వింటాళ్లు, వేరుశనగ విత్తనాలు 15 క్వింటాళ్లు సిద్ధంగా ఉన్నాయని విజయప్రసాద్ తెలిపారు. ఈ విత్తనాలను రైతు భరోసా కేంద్రాల్లో మొలకెత్తించి పరీక్ష చేసిన తర్వాత రైతులకు పంపిణీ చేస్తామన్నారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ, డ్రిప్ ఇరిగేషన్, పెండల్ పథకం అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అర్హులైన రైతులకు ఉద్యానవన శాఖ ద్వారా విత్తనాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవి చలమ్, టెక్నికల్ వ్యవసాయాధికారి పి.ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

స్టూడెంట్ కిట్స్ పంపిణీకి ఏర్పాట్లు

ప్రజాశక్తి -భీమునిపట్నం : పాఠశాలలు పున్ణప్రారంభం నేపథ్యంలో గురువారం నాటికే మండలం, జివిఎంసి ఒకటో జోన్ పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలలకు స్టూడెంట్ కిట్‌ను అందజేసేలా మండల విద్యా శాఖ అధికారులు, సిబ్బంది చురుగ్గా ఏర్పాట్లు చేశారు. మండలం, జివిఎంసి ఒకటో జోన్ పరిధిలో 100 మండల పరిషత్, జివిఎంసి ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. స్థానిక గొల్లలపాలెంలోని కెజిబివిలో ఉన్న స్టూడెంట్ కిట్ స్టాక్ పాయింట్‌ను సమగ్ర శిక్ష రాష్ట్ర పర్యవేక్షకులు కల్పన బుధవారం పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలన్నింటికీ స్టూడెంట్ కిట్ త్వరగా అందజేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎంఇఒలు 1, 2 ఎం.శివరాణి, జయప్రద, సిబ్బంది పాల్గొన్నారు. మండలానికి సుమారు 80 శాతం మేర స్టూడెంట్ కిట్ సామగ్రి వచ్చినట్లు ఎంఇఒ ఎం.శివరాణి తెలిపారు.

స్టూడెంట్ కిట్లను పరిశీలిస్తున్న విద్యాశాఖాధికారులు

శ్రద్ధాంజలి

జననం : 01-01-1940

మరణం : 01-06-2024

కీ.శే. శ్రీ తాళ్ళూరి నరసింహారావు గారు

మంచితనం, మానవత్వం, హుందాతనంతో ఎందరినో సద్గురువులుగా తీర్చిదిద్ది,
క్రమశిక్షణతో మమ్ములను పెంచి, ఉన్నతంగా ఎదిగేలా మా భవిష్యత్తుకు బంగారు బాట వేసిన
మా తండ్రి గారి ఆకస్మిక మరణం మాకు తీరని లోటు,
మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ శోకతప్త హృదయాలతో..

కుమారులు & కోడళ్ళు
తాళ్ళూరి పూర్ణచంద్రరావు, విజయలక్ష్మీ
తాళ్ళూరి శివాజీ, కవిత

కూతురు & అల్లుడు
వీరపనేని జానకి
తిరుపతయ్య

మనుమలు & మనుమరాళ్ళు :

Dr. తాళ్ళూరి ప్రశాంత్ MS.,MCh(Neuro Surgery)
Dr. తాళ్ళూరి వినీల M.S. (ENT)
Dr. చెరుకూరి ప్రవల్లిక M.D. (DERMATOLOGY)
Dr. చెరుకూరి రోహిత్ M.D. (PEDIATRICS), FIPN (PEDIATRIC NEUROLOGY)
Dr. కర్నాటి సుస్మిత B.TECH, MBA, PH.D (USA)
కర్నాటి హేమంత్ M.S., COMPUTER ENGINEERING (USA)
తాళ్ళూరి సింధు M.SC., MICRO BIOLOGY, M.S. (I.T.) (USA)
తాళ్ళూరి సురేంద్ర M.S., INFORMATION TECHNOLOGY (USA)
వీరపనేని చెన్నకేశవ రావు, M.S., COMPUTER SCEINCE

మునిమనుమలు & మునిమనుమరాళ్ళు : త్రిషిక భూమిశ్రీ, వియాన్ & విహాన్ (ట్విన్స్), నివాన్, నిహిర

పెద్దకర్మ : తేదీ 13.06.2024, ఉ. 11 గంటలకు   వేదిక : వాల్తేరు క్లబ్, విశాఖపట్నం

bhoomatha group భూమాత గ్రూప్ PIONEERS IN REAL ESTATE & CONSTRUCTIONS

ఫోన్ : 98660 02788
98668 66711

నివాళులర్పిస్తున్న లక్ష్మణమూర్తి తదితరులు

రామునాయుడుకు ఘన నివాళి

ప్రజాశక్తి -ములగాడ : సిపిఎం మల్కాపురంజోన్ కమిటీ సభ్యుడు దర్మిరెడ్డి రామునాయుడు 3వ వర్ధంతిని 59వ వార్డు పరిధి నెహ్రూనగర్‌లో నిర్వహించారు. రామునాయుడు చిత్రపటానికి సిపిఎం మల్కాపురంజోన్ నాయకులు ఆర్.లక్ష్మణమూర్తి, నెహ్రూనగర్ శాఖ సభ్యులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జోన్ నాయకులు లక్ష్మణమూర్తి మాట్లాడుతూ, రామునాయుడు తుదిశ్వాస విడిచేవరకు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేశారన్నారు. దుర్గానగర్ గ్రామంలో సిపిఎం తరుపున గ్రామ ప్రెసిడెంట్‌గా పదేళ్ళ ప్రజలకు సేవలందించారని తెలిపారు. గ్రామంలో ఎవరికి కష్టం వచ్చినా సహకరించేవారన్నారు. మంచినీరు, రోడ్లు, కరెంట్ సమస్యలపై నిరంతరమూ పనిచేశారని తెలిపారు. పేదలకు ఇళ్ల స్థలాలు కోసం జైలు జీవితం అను భవించారన్నారు. ప్రజల కోసం పనిచేసే వారు ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. రామునాయుడు ఆశయ సాధనలో మనమంతా నడుచుకొని ప్రజాసేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బూడి శ్రీను, దున్న రాజేష్, చీమల పైడిరాజు, ఉమ్మడి రాజారావు, జి.రామకృష్ణ, ప్రశాంత్ తదితర్లు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్ పరిసరాల అపరిశుభ్రతపై ఆగ్రహం

ప్రజాశక్తి- వేపగుంట : జివిఎంసి 92వ వార్డులోని అన్నా క్యాంటిన్ పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉండటంతో జోన్-8 జోనల్ కమిషనర్ కె.హేమావతి ఆగ్రహం వ్యక్తంచేశారు. జోనల్ కమిషనర్‌తో పాటు మెడికల్ అధికారి కృష్ణంరాజు, శానిటేషన్ సూపర్‌వైజర్ రమణ మంగళవారం వార్డులో పర్యటించారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి శానిటేషన్ అధికారి గోపి, అవుట్ సోర్సింగ్ సూపర్‌వైజర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసి వెంటనే శుభ్రపరచలని ఆదేశించారు. సచివాలయ కార్యదర్శి మణికుమార్, అవుట్ సోర్సింగ్ సూపర్‌వైజర్ దమ్ము శ్రీనివాసరావు పారిశుధ్య కార్మికులతో అన్నాక్యాంటీన్ పరిసరాలను శుభ్రపరిచారు.

పార్కులో మొక్కలు నాటుతున్న జోనల్ మేనేజర్ వెంకటేశ్వరరావు

మొక్కలు పెంచాలి

ప్రజాశక్తి- గాజువాక : ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలని ఐలా జోనల్ మేనేజర్ వెంకటేశ్వరరావు అన్నారు. గాజువాక ఆటోనగర్ డి బ్లాక్‌లోని మామిడి చెట్ల పార్కు వద్ద బుధవారం ఆయన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏటా జూన్ 5వ తేదీన గాజువాక ఆటోనగర్‌లో మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ఏడాది ఎన్నికల కారణంగా కార్యక్రమం ఆలస్యమైనట్లు చెప్పారు వాసవి అధ్యక్షులు పాండురంగ ప్రసాద్ మాట్లాడుతూ, ఎక్కువ మొత్తంలో చెట్లు పెంచడం వల్ల మనిషి ఆయు ప్రమాణం, లంగ్స్ కెపాసిటీ పెరుగుతుందన్నారు. ఈనెల 14న గాజువాక ఆటోనగర్‌లో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐలా కమిషనర్ జైచంద్ర, వాసవి ప్రధాన కార్యదర్శి రాంప్రసాద్, ఐలా మాజీ చైర్మన్ శేషగిరిరావు, వై.సాంబశివరావు, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

మంత్రిగా పవన్‌కల్యాణ్ ప్రమాణంపై సంబరాలు

ప్రజాశక్తి -గాజువాక : పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా 70 వార్డు పరిధి ఎల్‌బి.నగర్‌లో జనసేన, టిడిపి నాయకులు కలిసి బుధవారం కేకులు కట్ చేశారు. బాణాసంచా కాల్చారు. 70వ వార్డు జనసేన నాయకులు సూరిబాబు ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో 70 వార్డు కూటమి ఇన్‌ఛార్జి చెట్టి గోపి, చట్టిబాబు, జనసేన నాయకులు లంకల మురళీదేవి, నున్న జోజి పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌పై ఆంక్షలు ఎత్తివేతకు కృషి చేయాలి

విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి-ఉక్కునగరం : ప్రధానమంత్రి మోడీతో కూటమి పెద్దలు మాట్లాడి విశాఖఉక్కుపై విధించిన కఠినమైన ఆంక్షలు ఎత్తివేసి సాధారణ ఉత్పత్తికి అవకాశం కల్పించేలా కృషి చేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, ఎన్.రామారావు కోరారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు బుధవారం నాటికి 1217వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల నుద్దేశించి వారు మాట్లాడుతూ, ముందుగా రాష్ట్రంలో ఏర్పడ్డ మంత్రివర్గానికి అభినందనలు తెలిపారు. సెయిల్‌లో విలీనంపై ప్రధానితో ప్రకటన చేయిస్తే ప్లాంట్ వెంటిలేటర్ నుంచి బయటపడుతుందన్నారు. సాధారణ ఉత్పత్తికి అవకాశం కల్పిస్తే ప్లాంట్ పరిస్థితి మెరుగుపడుతుందన్నారు. ఈ ప్లాంట్ ప్రభుత్వంలో కొనసాగుతుందని ప్రకటించే వరకు కేంద్రం చిత్తశుద్ధితో పనిచేయాలని రాష్ట్ర మంత్రివర్గానికి విజ్ఞప్తి చేశారు. గతంలో 151 అసెంబ్లీ, 22 పార్లమెంటు సీట్లను గెలిచిన వైసిపి ప్రభుత్వం ఉక్కుపై అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపి చేతులు దులుపుకుందని విమర్శించారు. నాడు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం తెలుగువారిని మోసం చేసి ప్లాంట్‌ను రూ.4000 వేల కోట్ల నష్టాల వైపుకు నెట్టారన్నారు.

నాలుగు దశాబ్దాలుగా బ్రాండ్ ఇమేజ్‌లో, నాణ్యత ప్రమాణాలు, మెరుగైన మానవ వనరులు, న్యూ వర్క్ కల్చర్‌తో దేశంలోనే అత్యున్నతమైన ప్రమాణాలతో పనిచేసిన విశాఖ ఉక్కు కేంద్రం ఆంక్షల దెబ్బకు జీతాలు ఇవ్వలేని కంపెనీగా దిగజారిందని ఆందోళన వ్యక్తం చేశారు. 13వ తేదీన ఉద్యోగుల వేతనాలు చెల్లిస్తానని సిఎమ్‌డి ఇచ్చిన హామీని ఈసారైనా నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో రమణమూర్తి, గుమ్మడి నరేంద్ర భాస్కరమూర్తి మాణిక్యాలరావు, ఆర్.అప్పలరాజు, యు.మరిడయ్య, బొడ్డ వెంకటమ్మ, దాసరి శ్రీనివాసరావు, యు.రాజేంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.

దీక్షలో కూర్చున్న ఆదినారాయణ, రామారావు తదితరులు

నడక వంతెన కూల్చొద్దంటూ ధర్నా

నడక వంతెన వద్ద ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి -గోపాలపట్నం : సింహాచలం రైల్వేస్టేషన్ నుంచి చంద్రనగర్ వెళ్లే నడక వంతెనను కూల్చొద్దంటూ సిపిఎం ఆధ్వర్యాన బుధవారం చంద్రనగర్ బ్రిడ్జి వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం గోపాలపట్నం డివిజన్ కార్యదర్శి బలివాడ వెంకటరావు మాట్లాడుతూ, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా నడక వంతెన కూలిస్తే 14 గ్రామాల ప్రజలు రాకపోకలు ఎట్లా సాగిస్తారని ప్రశ్నించారు. ప్రత్యామ్నా ఏర్పాటుచేసిన అనంతరం బ్రిడ్జిని కూల్చివేస్తే ప్రజలకు ఇబ్బంది ఉండదన్నారు. ఇటీవల నిర్మించిన అండర్ పాతవే మార్గం వాహన చోదకులకు తప్ప పాదచారులకు పనికిరాదన్నారు. అండర్ పాత్‌వే చంద్రనగర్ నుంచి పాత గోపాలపట్నం వెళ్లే మార్గాన్ని కలుపుతుంది తప్ప, గోపాలపట్నం వెళ్లే అవకాశం లేదని తెలిపారు. రైల్వే స్టేషన్‌లోని నడక వంతెన మాత్రమే చంద్రనగర్ వెళ్లటానికి అనువైనదని చెప్పారు. గడిచిన నాలుగు దశాబ్దాల నుంచి ఇక్కడ నడక వంతెన ఉందని చెప్పారు. రైల్వే ఉన్నత అధికారులు ఈ విషయంపై పున పరిశీలన చేసి ప్రజలకు మెరుగైన రాకపోకల సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.జ్యోతీశ్వరరావు, ఐద్వా గోపాలపట్నం కార్యదర్శి ఎస్.విజయలక్ష్మి, అధ్యక్షులు వి.ప్రభావతి, సిపిఎం నాయకులు అనసూయ, పాలమ్మ, చంద్రనగర్ ప్రజలు పాల్గొన్నారు.

మ్యాప్స్ యూనియన్ ఫౌండర్ సోమశేఖర్ మృతి

ప్రజాశక్తి-విశాఖపట్నం: మ్యాప్స్ యూనియన్ ఫౌండర్, ఆంధ్రప్రదేశ్ ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్ (అప్సా) విశాఖ జిల్లా అధ్యక్షుడు, గిరీష్ శ్రీ చైతన్య స్కూల్ కరస్పాండెంట్ జోగి సోమశేఖర్ బుధవారం మృతిచెందారు. ప్రయివేటు పాఠశాలల సమస్యలను పరిష్కరించడంలో రెండు దశాబ్దాలుగా కృషి చేస్తూ వస్తున్నారు. ప్రభుత్వానికి, ప్రయివేటు పాఠశాలలకు అనుసంధానంగా కీలక పాత్ర పోషిస్తూ వచ్చారు. సోమశేఖర్ మృతి పట్ల జిల్లాలో ఉన్న అన్ని ప్రయివేటు స్కూల్స్, రాష్ట్ర కార్యవర్గం సంతాపం తెలిపాయి.

'బాలల హక్కులు - చట్టాలు' పుస్తకం ఆవిష్కరణ

ప్రజాశక్తి-సీతమ్మధార: ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినం సందర్భాన్ని పురస్కరించుకొని బాల వికాస్ ఫౌండేషన్, స్వంతనా సేవా సమితి ముద్రించిన 'బాలల హక్కులు - చట్టాలు' పుస్తకాన్ని బుధవారం బుల్లయ్య కాలేజీలో గాంధీ సెంటర్ అధ్యక్షులు, నాగార్జున యూనివర్సిటీ పూర్వ వీసీ ఆచార్య వి.బాలమోహన్ దాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వశాఖలు, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో కలిసి పనిచేస్తే బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సాధ్యమేనన్నారు. బాల కార్మికులు లేని సమాజం స్థాపించడానికి కృషి చేయాలన్నారు. బాల వికాస్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి నరవప్రకాశరావు మాట్లాడుతూ, బాల కార్మిక అంశాన్ని సమస్య గా కాకుండ సవాలుగా చూడాలన్నారు. విద్యా హక్కు చట్టాన్ని నిజాయతీగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులకు అవగాహన లోపం వల్ల విద్యార్థులు బాల కార్మికులుగా మారుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీ సెంటర్ సహాయ కార్యదర్శి డాక్టర్ సత్యమూర్తి, శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముత్తంశెట్టి జన్మదిన వేడుకలు

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న
అవంతి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్, ఇతర ఉద్యోగులు

ప్రజాశక్తి -యంత్రాంగం

భీమునిపట్నం : మాజీమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను స్థానిక వైసిపి కార్యాలయంలో పార్టీ శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. వైసిపి జిల్లా మైనారిటీ అధ్యక్షులు ముస్తాపా ఆర్థిక సాయంతో ఎస్ఒఎస్ చిల్డ్రన్స్ విలేజ్‌లో పిల్లలకు నిత్యావసర సరుకులు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బోని బంగారు నాయుడు, పార్టీ నాయకులు ఎస్.కరుణాకరరెడ్డి, అలిపిల్లి నరసింగరావు, మాజీ ఎఎంసి చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు జివి రమణ, జగుపిల్ల ప్రసాద్, కదిరి ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు

జివిఎంసి నాలుగో వార్డు నిడిగట్టు వృద్ధాశ్రమంలో అవంతి ఇంజినీరింగ్ కళాశాల ఉద్యోగులు, సిబ్బంది కలిసి ముత్తంశెట్టి శ్రీనివాసరావు జన్మ దిన వేడుకలు నిర్వహించారు. వృద్ధులకు దుప్పట్లు, పండ్లు, పంపిణీ చేశారు. మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.మురళీకృష్ణ, డైరెక్టర్ డాక్టర్ ఎ.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం : పద్మనాభం జంక్షన్‌లో ఉన్న వైసిపి కార్యాలయంలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను ఎంపిపి రాంబాబు ఆధ్వర్యాన పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. భారీ కేకు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు గిరిబాబు, నాయకులు బంగారు అప్పుడు, ఈశ్వరరావు, కె.శ్రీనివాసరావు, ఎస్.ఆదిబాబు, ఎ.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం: ఆనందపురం మండలంలోని ఎంపిపి కార్యాలయంలో మజ్జి వెంకటరావు ఆధ్వర్యాన ముత్తంశెట్టి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేకు కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బోని అప్పలనాయుడు, కోరాడ అప్పలస్వామి నాయుడు, మరుపిల్ల చిన్నయ్య పాత్రుడు, చందక సూరిబాబు, కలిమి గంగరాజు, బంక శ్రీను, గంటా జగదీష్, గొలగాని కృష్ణ, దొంతల కనకరాజు, గుండు నానాజీ, కొండ్రోతు అప్పలనారాయణ, పినిశెట్టి సింహచలం నాయుడు, శిణగం దామోదర్, అక్కిరెడ్డి దేముడు, ఎర్ర అచ్చిబాబు, సువ్వాడ జగ్గారావు, కూరాకుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
గురువారం 13 జూన్ 2024

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

వార్షికోత్సవంలో పాల్గొన్న సర్పంచ్, తదితరులు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : మండలంలో కెపి.అగ్రహారం శివారు శ్రీరామపురంలో అభయాంజనేయ స్వామి ఆలయ ప్రధమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గోపిశెట్టి అచ్చింనాయుడు, లక్ష్మి దంపతుల కుమారులు గ్రామ సర్పంచ్ గోపిశెట్టి శ్రీనివాసరావు, జోగి నాయుడు సహకారంతో గతేడాది ఆలయాన్ని నిర్మించారు. ప్రధమ వార్షికోత్సవం సందర్భంగా వేకువజాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు .పరిసర గ్రామాల నుంచి అధికసంఖ్యలో భక్తులు వచ్చి, స్వామిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం సర్పంచ్ గోపిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో పూడి రామారావు పాల్గొన్నారు.

నీరు, మట్టి కాదు.. ప్రత్యేక హోదా ఇవ్వండి

● ప్లకార్డులతో కాంగ్రెస్ నేతల నిరసన

ప్రజాశక్తి-అనకాపల్లి : ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణస్వీకారానికి వచ్చిన ప్రధాని మోడీ గతంలోలా చెంబుడు నీరు, గుప్పెడు మట్టి కాకుండా, ఆంధ్రాకు ప్రత్యేక కేటగిరీ హోదా ఇవ్వాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని గాంధీనగర్ మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర ప్లకార్డులు పట్టుకుని కాంగ్రెస్ నాయకులు నిరసన చేపట్టారు.

ఈ సందర్భంగా అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త బోయిన భాను మూర్తి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రానికి వచ్చిన ప్రధాని మోడీ, ఎపికి ప్రత్యేకహోదాతోపాటు పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వడంతోపాటు విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయకుండా ప్రభుత్వరంగంలోనే కొనసాగిస్తామని హామీ ఇవ్వడంతోపాటు అమలుకు స్పష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కాళ్ల సత్యనారాయణ (ఏడు కొండలు) మాట్లాడుతూ రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రత్యేక హోదాను సాధించడంలో గతంలో టిడిపి, వైసిపి ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. ఇపుడు కేంద్రంలో ప్రభుత్వం మనుగడ సాధించాలంటే టిడిపి ఆవశ్యకత ఎంతో ముఖ్యమన్న అత్యంత కీలకమైన స్థానంలో ఉన్న నేపథ్యంలో మోడీపై ఒత్తిడి తెచ్చి ప్రత్యేకహోదా సాధనకు చంద్రబాబు కృషి చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో సత్యనారాయణ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ సేనాపతి ఈశ్వరరావు, పిసిసి సభ్యులు తుట్టా రమణ, టి. సుబ్బిరామిరెడ్డి సేవా పీఠం మాజీ సభ్యులు కోట్ని మాణిక్యం, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బి బాలమురళిపాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

మలేరియా నివారణపై అవగాహన ర్యాలీ

అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

ప్రజాశక్తి- కశింకోట : కశింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తేగాడ హెల్త్ వెల్నెస్ సెంటర్‌లో మలేరియా నివారణ మాసోత్సవాలలో భాగంగా బుధవారం గ్రామంలో ర్యాలీ, అవగాహనా సదస్సు నిర్వహించారు. దోమలు కుట్టడం వల్ల వచ్చే మలేరియా, డెంగీ ఇతర వ్యాధులు దరిచేరకుండా ఉండాలంటే ముందుకు దోమలు, వాటి లార్వాలు నివారణకు చర్యలు చేపట్టాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలలో మురుగునీరుతోపాటు మంచినీరు కూడా నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో కశింకోట పిహెచ్‌సి హెల్త్ సూపర్‌వైజర్ రామ్మూర్తి, ఎఎన్‌ఎం ఉదయలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి సంతోషి, హెల్త్ అసిస్టెంట్ సుబాని పాల్గొన్నారు.

నిత్య కృషీవలుడు.. పంచకర్ల

● ప్రజాప్రతినిధిగా రాణింపు

● నేడు పెందుర్తి ఎమ్మెల్యే రమేష్‌బాబు జన్మదినం

పంచకర్ల రమేష్‌బాబు

ప్రజాశక్తి - సబ్బవరం : కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలంలోని ఓ మారుమూల గ్రామంలో పుట్టి బాల్యం, విద్యాభ్యాసం పూర్తయ్యాక విశాఖపట్నం పోర్టులో ఎంఆర్ షిప్పింగ్ కంపెనీ అధినేతగా, వ్యాపారవేత్తగా పేరుగాంచిన పంచకర్ల రమేష్‌బాబు ప్రజా సేవలో నిత్య కృషీవలుడని చెప్పకతప్పదు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో పెందుర్తి నియోజకవర్గం నుంచి జనసేన తరుపున పోటీ చేసి విజయఢంకా మోగించిన ఆయన గతంలోనూ ఎమ్మెల్యేగా పనిచేసి సేవలందించారు. గురువారం ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని ఆయన ప్రస్థానాన్ని వివరించేదే ఈ కథనం. పంచకర్ల 2009లో మెగాస్టార్ చిరంజీవి అభిమానిగా ప్రజారాజ్యం పార్టీ ప్రారంభం నుంచీ పనిచేశారు. తన సేవా ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించారు. పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజారాజ్యం పార్టీ నుంచి సీటు సంపాదించి కేవలం 13 రోజుల్లోనే నియోజకవర్గ ప్రజల మన్నలను పొందగలిగారు. ఆనాటి కాంగ్రెస్ అభ్యర్థి గండి బాబ్జీపై విజయం సాధించారు. నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను తనదైన శైలిలో చేశారు. సబ్బవరంలో దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు విశేషమైన కృషి చేసి, భూసేకరణ విషయంలో ముందడుగు వేసి లా యూనివర్సిటీ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. అలాగే సబ్బవరం మండలం వంగలిలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ (ఐఐపిఇ) యూనివర్సిటీ ఏర్పాటుకు భూసేకరణ చేసి సుమారు 200 ఎకరాల భూమిని ప్రభుత్వానికి అప్పగించిన ఘనత పంచకర్లకే దక్కుతుంది. అలాగే పరవాడలో పలు పరిశ్రమల అభివృద్ధికి కృషి చేశారు. 2014లో యలమంచిలి నియోజకవర్గం నుంచి టిడిపి తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి యువి.రమణమూర్తి రాజు (కన్నబాబురాజు)పై విజయం సాధించారు. యలమంచిలి నియోజకవర్గంలో టిడిపి ప్రభుత్వ హయాంలో పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించి సామాన్యులకు సైతం అందుబాటులో ఉంటూ పారదర్శకమైన సేవలు అందించారు. అచ్యుతాపురంలో సెజ్, బ్రాండిక్స్ వంటి పరిశ్రమల అభివృద్ధికి ఆయన కృషి చేశారు. తర్వాత 2019లో యలమంచిలి నియోజకవర్గంలోనే మళ్లీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. అనంతరం రాజకీయ పరిణామాల దృష్ట్యా ఆయన టిడిపిని వీడి వైసిపిలో చేరారు. ఆ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం కొన్ని రాజకీయ పరిణామాల కారణంగా వైసిపిని విడిచి జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీలో చేరిన వెంటనే పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పంచకర్లకు ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు పంచకర్ల తనదైన శైలిలో ఉమ్మడి జిల్లాలో జనసేన పార్టీ అభివద్ధికి విశేషమైన కృషి చేశారు. కారు ర్యాలీలు, బైక్ ర్యాలీలు నిర్వహించి జనసేనను బలోపేతం చేయడమే కాకుండా, పార్టీ అభివృద్ధికి విశేషమైన సేవలందించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే సీటును జనసేన పార్టీ తరపున దక్కించుకున్నారు. ఆయనకు అప్పటికే నియోజకవర్గ ప్రజలతో ఉన్న అనుబంధం తోడ్పడింది. ఎన్నికల ప్రచారంలో మంచి ప్రజాదరణ లభించింది. ఒడిదుడుకులు ఎదురైనా ప్రచారంలో ముందంజలో నిలిచి ప్రజలతో మమేకమై భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ప్రజలకు సేవ అందించడంలో ఒక కూలీగా మారతానని స్పష్టం చేశారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పారదర్శకమైన సేవలను అందించడమే తన లక్ష్యమన్నారు. పెందుర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే పేరు ప్రఖ్యాతులు గాంచిన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. తనకు ఓటు వేసి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

పంచకర్ల జన్మదిన వేడుకలకు భారీ ఏర్పాట్లు

సబ్బవరం : పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు జన్మదిన వేడుకలను వేపగుంట మీనాక్షి కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేసినట్లు జనసేన జిల్లా నాయకులు బలిరెడ్డి అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచకర్ల అందరి మనిషని అన్నారు. మండలంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సర్పంచులు, ఎంపిటిసిలు పంచకర్ల జన్మదిన వేడుకల్లో పాల్గొనాలని కోరారు.

బలిరెడ్డి అప్పారావు

అనకాపల్లి ఎఎంఎఎల్ కళాశాలకు నాక్ గ్రేడింగ్, గుర్తింపు వచ్చేలా కృషి

కళాశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి ఎఎంఎఎల్ కళాశాలకు నాక్ 'ఏ' గ్రేడింగు వచ్చేలా కృషజ చేయాలని కాలేజీయాజమాన్యంతో పాటు పూర్వ విద్యార్థుల సంఘ కార్యవర్గం సభ్యులు తీర్మానించారు. బుధవారం కళాశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. సంఘ అధ్యక్షులు బొడ్డేడ అప్పారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్యదర్శి పెనుమత్స కృష్ణంరాజు, కోశాధికారి వై.జగదీశ్వరరావు, ప్రిన్సిపల్ డాక్టర్ గెల్లా జయబాబు, పర్యవేక్షకురాలు పెంటకోట అనురాధ, కార్యవర్గ సభ్యులు బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు, పద్మనాభుని రాజేశ్వరిప్రసాద్, కొణతాల రామచంద్రరావు, బొత్స సాగర్, కోరిబిల్లి కన్నారావు, డాక్టర్ కెఎస్ నాయుడు, ఐక్యుఎసి కన్వీనర్ నిరంజన్‌కుమార్, అడిగర్ల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కళాశాలకు నాక్ గ్రేడింగులో గుర్తింపు వచ్చే విధంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించారు. పూర్వ విద్యార్థుల సంఘ వార్షికోత్సవ వేడుకలను త్వరలో నిర్వహించాలని నిర్ణయించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు.

సూర్యనారాయణస్వామి దేవస్థానం పాలక మండలి రాజీనామా

ఇఒకు రాజీనామా పత్రాన్ని అందజేస్తున్న పాలకమండలి

ప్రజాశక్తి-అనకాపల్లి :అనకాపల్లి సూర్యనారాయణ, సత్యనారాయణ దేవస్థానం పాలకమండలి చైర్మన్, ధర్మకర్తలు బుధవారం తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాన్ని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కీర్తి ఆదినారాయణకు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కర్రి మహాలక్ష్మీనాయుడు మాట్లాడుతూ తమకు పదవినిచ్చిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి, మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ పాలకవర్గ సమయంలో ఎన్నో సేవా కార్యక్రమాలు, ఆలయ ఉత్సవాలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పెంటకోట అప్పలనాయుడు, విజ్జపు వాసు ముకుంద, మారిశెట్టి శ్రీను, తాడి నాగలక్ష్మి, తగరంపూడి నర్సింగరావు, మావుడూరి విద్యాసాగర్, ఎక్స్ అఫీషియో సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కెఎం నాయుడు, ఆలయ సిబ్బందికి చిరు కానుకగా వస్త్రాలు, స్వీట్స్ ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు.

ఉమ్మడి విశాఖ జిల్లా ఆర్చరీ జట్ల ఎంపిక

ప్రజాశక్తి- పరవాడ: ఈ నెల 22 నుండి 24 వరకు విజయవాడలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే అండర్-15, అండర్-13 (ఓపెన్), కిడ్స్ అండర్- 10 (ఓపెన్) ఆర్చరీ ఛాంపియన్‌షిప్ రికర్వ్, కాంపౌండ్, ఇండియన్ రౌండ్ విభాగాలలో పాల్గొనే ఉమ్మడి విశాఖ జిల్లా ఆర్చరీ జట్లు ఎంపిక ప్రక్రియను బుధవారం నిర్వహించారు. ఉమ్మడి విశాఖ జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంస్కృతి గ్లోబల్ స్కూల్‌లో ఆర్చరీ జట్ల ఎంపిక చేపట్టినట్లు జిల్లా అర్చరీ సంఘం అధ్యక్షులు పి. సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు సంస్కృతి గ్లోబల్ స్కూల్‌లో గురువారం ఉదయం 8:30 గంటలకు హాజరు కావాలని సూచించారు.

ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలి

● సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకరరావు

ప్రజాశక్తి -అనకాపల్లి : జిల్లా కేంద్రంలోని ఎన్‌టిఆర్ ఆసుపత్రి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు రెండు నెలలుగా బకాయి పడ్డ జీతాలను తక్షణమే చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్. శంకరరావు, కాంట్రాక్ట్స్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్ జిల్లా కన్వీనర్ వివి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

జిల్లాలోని అనకాపల్లి జిల్లా ఆసుపత్రి, ఎలమంచిలి, నక్కపల్లి, నర్సీపట్నం, మాడుగుల, చోడవరం, కోటపాడు ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పారిశుధ్య కార్మికులపై విపరీతమైన పనిభారం పడిందన్నారు. మరోవైపు రెండు నెలలుగా టివిటి గ్రూపు కాంట్రాక్టర్ జీతాలు చెల్లించకపోవడంతో కుటుంబపోషణకు అవస్థలు పడుతున్నారన్నారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్, ఇఎస్ఐ వంటి సౌకర్యాలను కల్పించడం లేదన్నారు.

ఆసుపత్రి పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం రూ.16వేలు ఇవ్వాల్సి ఉండగా, ఎక్కడా అమలు చేయడం లేదని ఆరోపించారు. పారిశుధ్య కార్మికుల పట్ల సబ్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా ఉన్నారని, తగినంత సిబ్బంది లేక కార్మికులపై విపరీతంగా పని భారం పడిందన్నారు. తక్షణమే బకాయి జీతాలు చెల్లించాలని, లేనియెడల కార్మికులు ఆందోళనకు చేయకతప్పదని సిఐటియు అనకాపల్లి జిల్లా కమిటీ హెచ్చరించింది.

200 మందికి ఉచిత కంటి పరీక్షలు

కంటి పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

ప్రజాశక్తి-అనకాపల్లి : మండలంలోని తుమ్మపాల గ్రామంలో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో తుమ్మపాల వాకర్స్ క్లబ్ సహకారంతో మెగా నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. తుమ్మపాల మెయిన్ రోడ్‌లో ఉన్న పోలమాంబ తల్లి గుడి వద్ద జరిగిన శిబిరంలో 200 మంది కంటి రోగులను పరీక్షలు చేయగా 68 మందిని కంటి ఆపరేషన్ ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. అలాగే కంటి నరాలు చికిత్స కోసం ఇద్దరిని, కంటి పైపొర చికిత్స కోసం ఐదుగురిని, కంటిలో నీటి కాసుల చికిత్స కోసం ఇద్దరిని, కంటి రెప్పల చికిత్స కోసం ముగ్గురిని, చిన్నపిల్లల కంటి చికిత్స కోసం ఇద్దరిని ఎంపిక చేసి, నిపుణులైన కంటి వైద్యులతో వారికి చికిత్స అందించేందుకు రిఫర్ చేశారు. కార్యక్రమంలో తుమ్మపాల వాకర్స్ క్లబ్ అధ్యక్షులు యేరుబండి సత్యనారాయణ, కార్యదర్శి మత్తుర్తి ఉమామహేశ్వరావు, కోశాధికారి కోసూరి బాబూరావు, దంతులూరి దిలీప్ కుమార్, పడాల గణపతిరావు, నడిపల్లి గణేశ్వరరావు, బొడ్డపాటి చిన్న రాజారావు, గొంతిన పడమటయ్య నాయుడు, శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి ఆప్తాలమిక్ ఆఫీసర్ హరి చందన, మేఘన శంకర్ ఫౌండేషన్ క్యాంపు కో ఆర్డినేటర్ సిహెచ్ అశ్వనికుమార్, నర్సింగ్ స్టాఫ్ దేవి పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాల పంపిణీని పరిశీలించిన డిఇఒ

విద్యార్థి కిట్లను పరిశీలిస్తున్న డిఇఒ వెంకటలక్ష్మమ్మ

ప్రజాశక్తి- మునగపాక: స్థానిక రిసోర్స్ సెంటర్ నుంచి మండలంలోని వివిధ పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు, విద్యార్థి కిట్ల పంపిణీని జిల్లా విద్యాశాఖాధికారి ఎం. వెంకటలక్ష్మమ్మ బుధవారం పరిశీలించారు. వేసవి సెలవులు ముగిసిన నేపథ్యంలో 13న గురువారం నుంచి పాఠశాలలు తెరవనున్న సందర్భంగా మండల విద్యాశాఖాధికారులు ఎం వేణుగోపాల్, బుద్ధ శివనాయుడు ఆధ్వర్యంలో ఎంఆర్‌సిలో పాఠ్యపుస్తకాల పంపిణీ జరిగింది. పాఠ్యపుస్తకాల పంపిణీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఇఒ, సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠ్యపుస్తకాలు, కిట్ల పంపిణీలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కార్యక్రమంలో డిఇఒ కార్యాలయ సిబ్బంది వెంకటేశ్వరరావు, అప్పారావు, సిఆర్‌పిలు కర్రి లక్ష్మీనారాయణ, బి అచ్యుతకృష్ణ, ఎం గోవిందు, ఆర్ సత్తిబాబు, జి నూకేష, పార్ట్ టైం ఇనస్ట్రక్టర్స్ పాల్గొన్నారు.

బాలలతో పని చేయించడం నేరం

మాట్లాడుతున్న న్యాయమూర్తి రాఘవేంద్రరావు

ప్రజాశక్తి- కశింకోట : బాల కార్మికుల నిర్మూలనకు మహిళలు కృషి చేయాలని యలమంచిలి అడిషనల్ జడ్జి ఫస్ట్ క్లాస్ మేజెస్టేట్ టి రాఘవేంద్రరావు అన్నారు. బుధవారం మండలంలో సన్ ఫుడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి రాఘవేంద్రరావు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను చదివించాలని, వారిని పనిలో పెట్టడం నేరమన్నారు. బాలకార్మికులను ప్రోత్సాహించే కంపెనీలపై చర్యలు తప్పవన్నారు కార్యక్రమంలో మరో జడ్జి డి.వెంకటరావు, ఎజిపి ఎస్‌సిజి కోర్ట్ బార్ అసోసియేషన్ సభ్యులు డి నూకరాజు, అధ్యక్షులు బోరి శంకరరావు, కార్యదర్శి పివి రమణ, సన్ ఫుడ్ కంపెనీ యాజిమాని బి అనిల్‌కుమార్, కార్మికశాఖ అధికారి ఎన్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విత్తన దుకాణాల్లో తనిఖీలు

దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఎఒ కాంతమ్మ

ప్రజాశక్తి- దేవరాపల్లి : మండలంలో లైసెన్స్ పొందిన విత్తన దుకాణాలను మండల వ్యవసాయాధికారి ఎల్‌వై కాంతమ్మ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. దేవరాపల్లి గ్రోమోర్ షాపులో రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ విత్తనాలను తనిఖీ చేసి విత్తనాల శాంపిల్స్‌ను సేకరించామని, వాటిని క్వాలిటీ కంట్రోల్ ల్యాబ్‌కు పంపుతామన్నారు. విత్తన దుకాణాల వద్ద ధరల పట్టిక ఏర్పాటు చేయాలని, రైతులకు విత్తనాల బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు.రైతులు విత్తనాల మొలకశాతం కట్టి, తర్వాత విత్తుకోవాలని సూచించారు. వ్యవసాయ విస్తరణాధికారి ఎస్ కిరణ్‌కుమార్ ఉన్నారు.

తాగునీటి బోరు ఏర్పాటు

ప్రజాశక్తి- బుచ్చెయ్యపేట : మండలంలోని కోమల్లపూడి గ్రామంలో సిఎల్‌సి చర్చి ప్రతినిధి ఆల్ఫ్రెడ్ మహంతి సహకారంతో తాగునీటి బోరు ఏర్పాటు చేస్తున్నట్లు విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ తెలిపారు. బుధవారం గేదెల అప్పారావు ఇంటి వద్ద తాగునీటి బోరు ఏర్పాటుకు స్థానిక నేతలతో కలిసి శంకుస్థాపన చేసి, బోరు నిర్మాణ పనులు ప్రారంభించారు. సిఎస్‌సి చర్చి అధినేత సుధీర్‌కుమార్ మహంతి సేవా కార్యక్రమాలను వారంతా అభినందించారు.దిబ్బిడి పాల సంఘం అధ్యక్షులు సూరిబాబు, పలువురు నేతలు పాల్గొన్నారు.

అంతులేని విషాదం

- పాడేరు ఘాట్ రోడ్డులో వ్యాన్ బోల్తా పడి ముగ్గురు దుర్మరణం. 9 మందికి గాయాలు
- బాధితుల్లో అచ్యుతాపురంవాసులే అధికం

లక్ష్మణ్ (ఫైల్‌ఫొటో)

ఘాట్ రోడ్డులో బోల్తా పడిన వ్యాన్

ప్రజాశక్తి - పాడేరు : పాడేరు ఘాట్ రోడ్డులో మలకపొలం జంక్షన్ సమీపంలో విషాదం చోటుచేసుకుంది. బుధవారం సాయంత్రం పెద్ద వ్యాన్ బోల్తా పడి ముగ్గురు దుర్మరణం చెందారు. తొమ్మిది మందికి తీవ్రగాయాలయ్యాయి. పెదబయలు మండల కేంద్రంలో మోదకొండమ్మ పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలకు అనకాపల్లి జిల్లాలోని అచ్యుతాపురానికి చెందిన ఎస్ఎస్‌వి సౌండ్స్ నుంచి డిజె సౌండ్ సిస్టం, స్టేజ్ సామగ్రిని తీసుకెళ్లి, తిరిగి తీసుకొస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో అశోక్, లక్ష్మణ్, హరీష్ మృతిచెందారు. వీరంతా అనకాపల్లి జిల్లాకు చెందినవారు.

కలెక్టర్ పరామర్శ

ప్రమాదంలో గాయపడి పాడేరు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని, అవసరమైతే కెజిహెచ్‌కు తరలించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో అనకాపల్లి జిల్లాకు చెందిన భీముని రవి (చాకలిపాలెం), సేనాపతి గణేష్ (సైకిల్‌వాని పాలెం), కంకిపూడి పవన్ (సోమలింగపాలెం), విదర్భ మోహన్ (యలమంచిలి), చీమలపల్లికి చెందిన లంక సునీత, లంక సూర్య దీక్షిత, లంక శ్రీను, పి.భారతి, పూడి గ్రామానికి చెందిన గొర్లి రోహిత్ కుమార్, అనకాపల్లికి చెందిన చందక రాజు, కొత్తపాలెంకి చెందిన అడారి నితిన్ చికిత్స పొందుతున్నట్టు ఆమె తెలిపారు.

అచ్యుతాపురంలో విషాదఛాయలు

అచ్యుతాపురం : పాడేరు ఘాట్ రోడ్డులో జరిగిన ప్రమాదంలో అచ్యుతాపురానికి చెందిన పంచదార్ల లక్ష్మణ్ అక్కడికక్కడే మృతిచెందడంతో స్థానికంగా విషాదఛాయలు అలుముకున్నాయి. లక్ష్మణ్ ఇటీవల కులాంతర వివాహం చేసుకున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందినవాడు. అతనికి తల్లితోపాటు భార్య, ఆరు నెలల కుమారుడు ఉన్నారు. వారంతా పూరి గుడిసెలో జీవిస్తున్నారు.

నూతన ప్రభుత్వంలో.. ఆర్‌బికెలు గాడిలో పడేనా?

- గత ప్రభుత్వంలో ఆశించిన ఫలితాలు ఇవ్వని వైనం

ప్రజాశక్తి -కోటవురట్ల:రైతులకు అన్ని విధాలుగా భరోసాగా ఉంటూ అండగా ఉంటుందని ఆశించి గత ప్రభుత్వంలో నిర్మించిన రైతు భరోసా కేంద్రాలు రైతులకు భరోసా ఇవ్వలేదు. మండల వ్యాప్తంగా 25 గ్రామ పంచాయతీలకు గాను 19 గ్రామాలలో రైతు భరోసా కేంద్రాలు ఆర్భాటంగా నిర్మించారు. రైతులు పంట సాగు దగ్గర నుంచి సూచనలు, సలహాలు సహా రైతుకు మద్దతు ధర లభించే వరకు అన్ని విధాలుగా పూర్తి సహకారం కోసం నిర్మించిన రైతు భరోసా కేంద్రాలు ఆశించిన విధంగా ఫలితాలు ఇవ్వలేదు. మండల వ్యాప్తంగా కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన భవనాలు పలుచోట్ల వృధాగానే దర్శనమిస్తున్నాయి. కేవలం ఖరీఫ్ సీజన్లో అత్యధికంగా సాగు చేసే వరి విత్తనాలకు, ఎరువులకు మాత్రమే ఉపయోగ పడుతుందని చెప్పాలి. సచివాలయాలకు అనుబంధంగా ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు రైతులు సాగు మొదలు పెట్టిన సమయంలో భూసార పరీక్షలు నుంచి పంట సాగు మెలకువలు తెలియజేయడం రైతులకు సమగ్ర సాంకేతిక పరిజ్ఞానం అందించడం యంత్ర సామాగ్రి అందించడంతో పాటు వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు శాస్త్ర సాంకేతిక నూతన ఆవిష్కరణలు రైతు వద్దకు చేరేందుకు ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు ఆశించిన స్థాయిలో ఫలితాన్ని అందజేయడంలో నూతన ప్రభుత్వం చొరవ తీసుకోవాల్సి ఉంది.

గడచిన మూడేళ్లలో అరకొరగానే భూసార పరీక్షలు నిర్వహించినట్లు పలువురు రైతులు వాపోతున్నారు. ఖరీఫ్ సీజన్లో రైతులు సాగుకు వెళ్లే ముందు భూసార పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. తదనుగుణంగా రైతులు ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడాల్సి ఉంటుంది. గడిచిన నాలుగు సంవత్సరాలుగా భూసార పరీక్షలు సక్రమంగా చేపట్టక పోవడంతో ఇష్టానుసారంగా క్రిమి సంహారక మందులు, ఎరువులు వాడాల్సిన పరిస్థితి నెలకొంది. రైతు భరోసా కేంద్రాలలో భూసార పరీక్ష పరికరాలు అందుబాటులో లేవు. రైతు భరోసా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన డిజిటల్ క్యాస్కులు నిరుపయోగంగా దర్శనమిస్తున్నట్లు రైతులు చెబుతున్నారు.

ఆండ్రాయిడ్ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందిన ఈ పరికరం ద్వారా ఆన్లైన్లో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ డిజిటల్ క్యాస్కులు రైతులకు ఉపయోగపడిన దాఖలాలు లేవంటున్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలను ప్రభుత్వం పక్కదారి పట్టించింది. అమూల్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని పాల వ్యాపారం రైతులతో బలవంతంగా చేయిస్తుందని మరి కొంతమంది రైతులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన అమూల్ పాల కేంద్రానికి విద్యుత్ బిల్లులు సైతం రైతు భరోసా కేంద్రాలు చెల్లిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనాప్పటికీ లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన రైతు భరోసా కేంద్రాలు రైతులకు అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు పలు సంఘాల నాయకులు కోరుకుంటున్నారు.

రైతు భరోసా కేంద్రం

నూతన అధ్యక్ష, కార్యదర్శులు

సహ చట్టం అధ్యక్ష, కార్యదర్శులు ఎన్నిక

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:అనకాపల్లి జిల్లా నర్సీపట్నం ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సమాచార హక్కు చట్టం - 2005 నూతన అధ్యక్ష, కార్యదర్శులు ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా విశ్రాంత మండల విద్యాశాఖాధికారి ఎ. రమణయ్య, కార్యదర్శిగా విశ్రాంత ఈవో బి.గౌరినాయుడు ఎన్నికయ్యారు. వీరిని పలువురు అభినందనలు తెలిపారు.

కూటమి నేతల సంబరాలు

ప్రజాశక్తి -నక్కపల్లి:పాయకరావుపేట నియోజక వర్గం కూటమి ఎమ్మెల్యే వంగలపూడి అనితకు మంత్రివర్గంలో చోటు కల్పించడంతో కూటమి శ్రేణులు గ్రామాల్లో సంబరాలు జరుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. అనితకు మంత్రి పదవి దక్కడంతో సంతోషం వ్యక్తం చేశారు. పలు గ్రామాల్లో సందడి నెలకొంది.

కోటవురట్ల:పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనితకు రాష్ట్ర క్యాబినెట్లో మంత్రివర్గం దక్కడంతో మండల వ్యాప్తంగా టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. కోటవురట్ల, కైలాసపట్నం గ్రామాలలో కేకు కట్ చేసి పంచారు. మండల కేంద్రంలో బాణసంచా కాల్చారు. అదేవిధంగా పలు గ్రామాలలో టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఉద్యోగులు సీఎం ప్రమాణ స్వీకారోత్సవానికి ఎల్ఈడీ ఏర్పాటు చేసి పలువురు అధికారులు సిబ్బంది వీక్షించారు. పలు కార్యాలయాల్లో విద్యుత్ దీపాలంకరణ చేపట్టారు.

స్వీట్లను తినిపిస్తున్న నేతలు

ప్రమాణ స్వీకారోత్సవాన్ని తిలకించిన ప్రజలు

ప్రజాశక్తి- కె.కోటపాడు : ముఖ్యమంత్రిగా చంద్రబాబు, ఇతర మంత్రివర్గం ప్రమాణ స్వీకారోత్సవాన్ని ఎప్పుడూ లేనంతగా అధికారులు, ప్రజలు ఎంతో ఆసక్తిగా తిలకించారు. మండలంలోని మండలపరిషత్, తహసిల్దార్, వెలుగు, ఐసిడిఎస్, తదితర ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఎల్ఇడి టీవీల ఏర్పాటుతోపాటు మండలంలోని17 గ్రామ సచివాలయాల వద్ద ప్రత్యేక టివిలతో ప్రత్యక్ష ప్రసారాలను తిలకించే ఏర్పాట్లు చేశారు. అనేకమంది ఇళ్లల్లోనూ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించారు. చంద్రబాబునాయుడు అనే నేను... అనగానే పెద్ద ఎత్తున తెలుగుదేశం కార్యకర్తలు, ఉద్యోగులు కేరింతలు కొట్టారు. ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించడానికి ప్రజలు ఇళ్లకు చేరుకోవడంతో రోడ్లు ఖాళీగా దర్శనమిచ్చాయి. ముఖ్యమైన కార్యకర్తలంతా కె కోటపాడు మండలం నుండి ఒక ఆర్‌టిసిబస్సులో వెళ్లగా, కొందరు సొంతవాహనాల్లో వెళ్లారు. పరిమితంగా పాస్‌లు జారీ చేయడంతో అనేకమంది కార్యకర్తలు వెళ్లలేకపోయారు.

పెందుర్తి: .జివిఎంసి 94వ వార్డులోని కళ్యాణ మండపంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని చూడటానికి అధికారులు ఎల్ఇడి టీవీని ఏర్పాటుచేశారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ప్రమాణ స్వీకారం చూశారు. వచ్చిన ప్రజలకు జివిఎంసి అధికారులు తాగునీరు సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. చంద్రబాబు పాలన గురించి మహిళలు చర్చించుకున్నారు.

నక్కపల్లి:రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, మంత్రుల ప్రమాణ స్వీకరణను స్క్రీన్‌పై అధికారులు వీక్షించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం స్క్రీన్ ఏర్పాటు చేసి కేసరపల్లి ఐటీ పార్క్ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారోత్సవాన్ని తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో శ్రీనివాస్, మండల పరిషత్, వెలుగు, ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఎంపిటిసీలు నాగేశ్వరరావు, తదితరులు వీక్షించారు.

మాడుగుల:ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారాన్ని మాడుగులలో వందల మందిగా వీక్షించారు. బుధవారం గన్నవరం సమీపంలో కేసరిపల్లి ఐటి పార్క్ వద్ద ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమంను ప్రత్యక్ష ప్రసారం ద్వారా మాడుగుల జిల్లా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో మహిళలు వీక్షించారు. కూటమి నాయకులు మాడుగుల బస్టాండ్ ఆవరణలో బాణసంచా వెలిగించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు పుప్పాల అప్పలరాజు, క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్, టౌన్ ప్రెసిడెంట్ రంజిత్ వర్మ, లెక్కల కాశీ బాబు పాల్గొన్నారు.

మాడుగులలో వీక్షిస్తున్న నాయకులు, ప్రజలు

పరిశీలిస్తున్న అధికారులు

గ్రంథాలయ పనులను పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని ఉపమాక, చినదొడ్డి గల్లు గ్రామాల్లో గ్రంథాలయ భవనాలకు చేపట్టిన మరమ్మత్తు పనులను బుధవారం అధికారులు పరిశీలించారు. ఉపమాక గ్రంథాలయానికి రూ.7.20 లక్షలు, చినదొడ్డిగల్లు గ్రంథాలయానికి రూ.6.70 లక్షల చొప్పున మరమ్మత్తు పనులు చేపట్టేందుకు నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు ఇటీవల రెండు గ్రంథాలయాల్లోనూ చేపట్టిన పనులను ఏపీఈడబ్ల్యు ఐ డిసి ఇఇ రమేష్, డిఈ ప్రసాద్, ఏఈ సత్యస్వరూప్, జయశ్రీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జనార్ధన్, నరిశే దిలీప్ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ అర్హుల జాబితా విడుదల

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:నర్సీపట్నం మండలం మేములపూడి ఏపీ మోడల్ స్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరంలో 6వ తరగతి ప్రవేశ పరీక్ష నందు ఉత్తీర్ణులై అడ్మిషన్ పొందుటకు అర్హత సాధించిన వారి వివరాలు పాఠశాల నోటీసు బోర్డులో పొందుపర్చామని ప్రిన్సిపాల్ సంధ్య తెలిపారు. అర్హత సాధించిన విద్యార్థులు సర్టిఫికేట్ వెరిఫికేషన్ చేయించుకొని అడ్మిషన్ పొందుటకు పాఠశాలకు ఈ నెల 13 నుండి రావాలన్నారు. అదే విధంగా 7, 8, 9వ తరగతులు మిగులు సీట్ల భర్తీ నిమిత్తం ఆసక్తి గల వారు నేరుగా పాఠశాలకు వచ్చి పేరు నమోదు చేయించుకోవాలని తెలిపారు.

ర్యాలీ చేపడుతున్న వైద్యులు, సిబ్బంది

మలేరియాపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-కోటవురట్ల:మలేరియా వ్యతిరేక మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం పిహెచ్‌సి వైద్యులు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ, ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రధానంగా మలేరియా వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం పై దృష్టి సారించి పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ అప్పారావు, రామరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సంపత్ వినాయక ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లి వెంకట్ నగర్ కాలనీలో సంపత్ వినాయక ఆలయ 6 వ వార్షికోత్సవ వేడుకలను బుధ వారం ఘనంగా నిర్వహించారు. పురోహితులు అభిషేకములు, లక్ష్మీ గణపతి హెూమం, పూర్ణాహుతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు.ఆలయ వార్షికోత్సవం సందర్భంగా భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కమిటీ సభ్యులు పలు ఏర్పాట్లు చేశారు.

పూజలు చేస్తున్న భక్తులు

'అయ్యన్నకు మంత్రి పదవి ఇవ్వాలి'

ప్రజాశక్తి-గొలుగొండ: టీడీపీ సీనియర్ నేత చింతకాయల అయ్యన్నపాత్రుడుకు మంత్రి పదవి ఇవ్వాలని నర్సీపట్నం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, చోద్యం సర్పంచ్ అదపురెడ్డి గోపాలకృష్ణ కోరారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై అయ్యన్నపాత్రుడు ఎన్నో సార్లు విమర్శించారన్నారు. అటువంటి అయ్యన్నపాత్రుడుకు అన్యాయం చేయడం తగదన్నారు. ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన తరువాత ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాల్లో అతి పెద్ద సామాజిక వర్గమైన కొపల వెలమ సామాజిక వర్గానికి చెందిన వారిని తెలుగుదేశం పార్టీ చరిత్రలో మంత్రి మండలిలో ఒక్కరు లేకపోవడం ఇదే మొదటి సారన్నారు. ఇది నాయకులకు, కార్యకర్తలకు నిరాశను కలిగించిందని తెలిపారు.రాష్ట్రం, జిల్లాలో టీడీపీ పార్టీ కార్యకర్తలకు, నేతలకు అన్యాయం జరిగితే అయ్యన్న పోరాడారన్నారు.దీనిపై ఇప్పటికైనా అధిష్టానం పునరాలోచించాలని ఆయన కోరారు.

పుష్పగుచ్ఛాన్ని ఇస్తున్న నేతలు

అనితకు అభినందనలు

ప్రజాశక్తి- కోటవురట్ల: రాష్ట్ర క్యాబినెట్‌లో చోటు దక్కడంతో మంత్రి వంగలపూడి అనితను ఆ పార్టీ నేతలు కలిసి అభినందనలు తెలిపారు. అనితను కలిసిన వారిలో మండల టిడిపి అధ్యక్షులు జానకి శ్రీను, తెలుగు యువత అధ్యక్షులు తిరుమలరావు, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, సుంకర బాబ్జి ఉన్నారు.

కళాకారులను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి -ములగాడ : కళాకారులకు ప్రోత్సాహం కల్పించాలని, సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గాజువాక మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యాన బుధవారం కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ సిఎస్ఒ నారాయణ పాత్రుడుకు వినతిపత్రం అందజేశారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీమా-24 క్రాఫ్ట్ అధ్యక్షులు గుడివాడ శ్రీనివాసరావు, కార్యదర్శి పైడిరాజు నూనెల, కోశాధికారి ఉకోటి వెంకటేశ్వరరావు (నాని), అల్లు జోగి నాయుడు, రాజు, శరత్, జ్యోతి కుమారి, కె.మంగ పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న జిమా సభ్యులు

అన్నా క్యాంటీన్ వద్ద ఒక్క రోజు భోజనం

ప్రజాశక్తి-పెందుర్తి : జివిఎంసి 94వ వార్డు పరిధి వేపగుంట అన్న క్యాంటీన్ వద్ద బుధవారం బాలాజీ రామ్ ఆధ్వర్యాన ఒక్కరోజు ప్రజలకు భోజనం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా 93వ వార్డు కార్పొరేటర్ రాపర్తి కన్నా మాట్లాడుతూ, అన్నా క్యాంటీన్ పేదలకు ఎంతో ఉపయోగంగా ఉండేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చింది కాబట్టి త్వరలోనే అన్న క్యాంటీన్‌లు తెరిచే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కూటమి అఖండ విజయం సాధించిన సందర్భంగా బాలాజీ రాము ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. క్యాంటీన్ ప్రారంభించే వరకు దాతలు సహాయంతో అప్పుడప్పుడు పేదలకు భోజనం ఏర్పాటుచేస్తామని తెలిపారు. బాలాజీ రాము మాట్లాడుతూ, అన్న క్యాంటీన్ పేదలకు అనుకూలంగా ఉండేదన్నారు. అన్నా క్యాంటీన్ ప్రారంభానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అప్పారావు, మామిడి కిరణ్, దుర్గాప్రసాద్, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద గిరిజన కుటుంబానికి చేయూత

ప్రజాశక్తి- మోతుగూడెం : ఉండడానికి ఇళ్లు లేక, ముగ్గురు చిన్నారులతో తినడానికి తిండిలేక నానా అవస్థలు పడుతున్న నిరుపేద గిరిజన కుటుంబానికి ఆయుర్వేద వైద్యులు డాక్టర్ జమాల్‌ఖాన్ అండగా నిలిచారు. జీవనోపాధికి నిరుపేద గిరిజన కుటుంబం పడుతున్న అవస్థలను తెలుసుకున్న వెంటనే బుధవారం మోతుగూడెం అల్లూరి వీధిలోని మురాళ్ళ పరమేష్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆ కుటుంబానికి నిత్యావసరాలతోపాటు రూ.2వేలు ఆర్థికసాయం అందించారు.